## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ఆదివారం 28 జులై 2024 పేజీలు : 4 వేల : రూ.2


## అమర జవాన్లకు నివాళులర్పించిన ప్రధాని మోదీ

- సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుంది...
- ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామ్...
- భారత ప్రధాని మోదీ...



**మనవార్త** దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశం పాకిస్థాన్‌ను మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయని, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా..ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు తాను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయన్నారు. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి తాను చెప్పేది ఒక్కటేనని, వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవని, తమ దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి..శత్రువులకు తగిన జవాబిస్తాయని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుందని, అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నామని, మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథనిదర్శనమని, దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారని ప్రధాని అన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం తనకు దక్కిందని, దేశం కోసం వారు చేసిన పోరాటం తన మదిలో నిలిచిపోయిందని, లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుందని మోదీ తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయని, ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారని, పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారన్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉందని, ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతుందని మోదీ తెలిపారు.

అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది. పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ% పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తుందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాదులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావని ప్రధాని తెలిపారు.పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని తమ సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వొచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుంటున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం..లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.


## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం




**మనవార్త** ధరణితో తలెత్తుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించారు. భూ సమస్యలు నానాటికీ ఎక్కువవుతున్న నేపథ్యంలో సమగ్ర చట్టం రూపొందించాల్సి ఉందని స్పష్టం చేశారు. ధరణి సమస్యలపై శుక్రవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఒకప్పుడు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండే రికార్డులు చట్టాల మార్పుతో క్రమంగా మండల కేంద్రానికి, తర్వాత జిల్లా కేంద్రానికి, రాష్ట్ర స్థాయికి వెళ్లిపోయాయి. భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు చేసుకునే అవకాశం గతంలో ఉండేది. ధరణితో గ్రామ, మండల స్థాయిలో ఏ సమస్యకు పరిష్కారం లేకుండాపోయింది.సమస్త అధికారాలను జిల్లా కలెక్టర్‌కే అప్పజెప్పారు. అయినా.. అక్కడ కూడా సమస్య పరిష్కారం కావడం లేదు. కలెక్టర్లు తీసుకునే ఏ నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా ధరణిని రూపొందించారు" అని తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి విస్తృతస్థాయి సంప్రదింపులు చేపట్టాలని, ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో సమగ్ర చట్టం తీసుకు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. భూదాన్, పోరంబోకు, బంచరాయి, ఈనాం, కాందిశీకుల భూముల సమస్యలున్న ఓ మండలాన్ని ఎంపిక చేసుకొని, అక్కడ ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తే ఆయా సమస్యలపై పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు.అవసరమైతే వాటిపై శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ధరణి సమస్యల పరిష్కారానికి ఆర్వోఆర్ చట్టంలో తీసుకు రావాల్సిన మార్పులపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూదన్, సీసీఎల్ఏ నవీన్ మిత్తల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు వేముల శ్రీనివాసులు, సంగీత సత్యనారాయణ, అజిత్ రెడ్డి పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## గోదావరి ఉగ్రరూపం... స్తంభించిన రవాణా...



భద్రాద్రి వద్ద గోదావరి పెరుగుతూ వస్తుంది. రాత్రి 9 గంటలకు రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయి 48 అడుగులకు చేరుకోవడంతో వారం రోజుల వ్యవధిలో మూడోసారి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.క్రమంగా పెరుగుతూ, శనివారం ఉదయం 10 గంటలకు 51.8 అడుగులకు చేరుకొని మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువగా ప్రవహిస్తుంది. గోదావరి 50 అడుగులు దాటి ప్రవహించడంతో ప్రధాన రహదారులపై నీరు చేరుకోవడం కారణంగా భద్రాద్రి ఏజెన్సీలోని అన్ని మండలాలకు రవాణా స్థంభించింది. దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై గోదావరి ప్రవహించడం కారణంగా భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పవిత్ర పుణ్యక్షేత్రం పర్ణశాల వెళ్లే రహదారి మూసుకొని పోయింది. వెంకటాపురం మండలంలో ఆలుబాక, పాత్రాపురం వద్ద రహదారిపై గోదావరి ప్రవహిస్తుంది. బూర్గంపాడు మండలం సారపాక నుండి రెడ్డిపాలెం వెళ్లే దారి పైకి గోదావరి చేరుకోవడం కారణంగా, ఆ దారిలో రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్రం నుంచి చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లకు వెళ్లే రహదారుల పైకి నీరు రావడంతో తెలంగాణ నుంచి ఆ రాష్ట్రాలకు రాకపోకలు స్తంభించాయి.

## స్థానికత ఆధారంగా 317 జీవో బాధితుల లిస్ట్ న్యాయం చేస్తామని కమిటీ వెల్లడి




**మనవార్త** స్థానికత ఆధారంగా 317 జీవో బాధితుల లిస్ట్ ఇవ్వాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది.నిజమైన అర్హుల వివరాలు అందజేయాలని, దాంతో అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తామని కమిటీ వెల్లడించింది. శుక్రవారం సెక్రటేరియెట్ లో 317 జీవో సబ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్, మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కమిటీ నిర్ణయించింది. కొన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమాచారం అందించినా.. మరికొన్ని శాఖల నుంచి నిర్దిష్టమైన సమాచారం రావాల్సి ఉందని కమిటీ అభిప్రాయపడింది. ఈ జీవో కింద వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తరువాత.. 30 నుంచి 40 శాతం మంది ఉద్యోగుల దరఖాస్తులు రిపీట్ అయినట్టు సబ్ కమిటీ గుర్తించింది. కాగా, ఈ జీవో వెసులుబాటును ఉపయోగించుకొని ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిం చాలానే ఉద్దేశానికి వ్యతిరేకంగా కొంతమంది వారి వారి సొంత జిల్లాకు పోవాలనే ప్రయత్నంలో ఉన్నారని ఉన్నతాధికారులు మంత్రులు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో నిజమైన అర్హుల వివరాలు అందజేయాలని కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. అలాగే, వచ్చేనెల 3న మరోసారి సమావేశం కావాలని వారు నిర్ణయించినట్టు తెలుస్తోంది.

## అబ్దుల్ కలాం వర్ధంతికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 28, (మనవార్త)** మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి ఘనంగా నివాళులర్పించారు. సీఎం నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు స్వర్గీయ కలాం ని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఒక శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో, అంతరిక్ష పరిశోధనా రంగంలో కలాం చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని సీఎం పేర్కొన్నారు. తన రచనలతోనూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

# గజ్వేల్ మండల అధ్యక్షులుగా పోటీ



**–మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని మనవి**
**–రాజశేఖర్ రెడ్డి**

**గజ్వేల్ జులై 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికల పోటీ చేస్తున్న గజ్వేల్ మండల అధ్యక్షులుగా రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతు త్వరలో జరగనున్న గజ్వేల్ మండల అధ్యక్షులుగా పదవి పోటీలో బలమైన ప్రతిగా పోటీలో ఉన్నట్లు తాను తెలిపారు తనతోపాటు మరో ఆరుగురు ఉన్నారని పార్టీ శ్రేణుల పూర్తి మద్దతు తనకు ఉందన్నారు వచ్చే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని తనను గెలిపించడమే మా కార్యకర్తలు బాధ్యత పెట్టుకున్నారని చెప్పారు ప్రతిరోజు ప్రజలకు ఏదో ఒక రకంగా అందుబాటులో ఉంటూ సేవా లభించడమే సంతోషం కలిగిస్తుంది అని చెప్పారు గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ ప్రజలను పట్టించుకోకపోవడంతో కెసిఆర్ పై పోరాటం చేయాలని లక్ష్యంతో ముందుకు సాగాను కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజల మధ్యకు వెళ్లాను అదే స్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు కార్యకర్తలకు సేవలు అందించాలని ముందుకెళ్తున్నాను

## ఒకరి డ్రైవింగ్ లైసెన్స్ పై ఇంకొకరి ఫోటో ప్రింట్



**కమలాపూర్ జులై 27(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కానీపర్తి గ్రామానికి చెందిన పెండెం రాజేంద్రప్రసాద్ . రఘుపతి డ్రైవింగ్ లైసెన్స్ 01520110009445 రెన్యువల్ చేయుటకు చింతగట్టు ఆర్టీఏ ఆఫీస్ లో తేదీ 26.03.2024 రోజు రెన్యువల్ విభాగంలో సబ్మిట్ చేయగా15 రోజుల తర్వాత పోస్టల్ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ కార్డ్ అతని ఇంటికి రావడంతో అతను డ్రైవింగ్ లైసెన్స్ కార్డును పరిశీలించగా తన ఫోటో కాదని తనకు బదులుగా వేరే ఫోటో రావడం చూసి ఆశ్చర్యపోయాడు. ఆర్టీఏ ఆఫీసులో సిబ్బంది చేస్తున్న తప్పుల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆర్టీఏ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మర్రి రాజశేఖర్



**మన వార్త మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 134 డివిజన్ బాధితులు సురేష్. ప్రేమకు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్యేని ఓల్డ్ ఆల్వాల్ పోచమ్మ దేవి దేవాలయం మరియు హరిజన బస్తి నల్ల పోచమ్మ దేవి దేవాలయంకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ వి ఎన్ రాజు శరణగిరి అరుణ్ వీరమణి అంజయ్య రామారావు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వచ్చిన వలయాధికారులు



**జహీరాబాద్, జులై 27 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ గ్రామీణ వలయాధికారిగా జక్కుల హనుమంతు బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ ఉత్తర్వుల మేరకు జహీరాబాద్ గ్రామీణ వలయాధికారిగా జక్కుల హనుమంతు హద్నూర్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరారు. మూడు నెలల క్రితం విధుల్లో చేరి ఇంత వరకు ఇక్కడ విధులు నిర్వహించిన నహీమొద్దీన్ హైదరాబాద్ ఐజి (రిజర్వు) కేంద్రానికి బదిలీ పై వెళ్ళారు. అదే విధంగా జహీరాబాద్ పట్టణ వలయాధికారి ఆర్ రవి స్థానంలో ఇంతకు ముందు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ గా విధులు నిర్వహించిన శివలింగం పట్టణ వలయాధికారిగా నియమితులయ్యారు.

## సినారె జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డిని రావలసిందిగా ఆహ్వానం



**–ఆహ్వాన పత్రికను అందించిన సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ సభ్యులు,**

**వేములవాడ, జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 29న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సినారె జాతీయ సాహిత్య పునస్కార విశ్వంబర ప్రధానోత్సవ, నూతన పుస్తకం సమన్వితం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ వారు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఘనంగా ముగిసిన మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర



**–అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు**
**–నేత్ర పర్వంగా కొనసాగిన జాతర**

**గజ్వేల్ జులై 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో శ్రీ మహిషాసుర మర్ధిని ( పార్వతి దేవి )అమ్మవారి జాతర మహోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిశాయి మహిషాసుర మర్ధిని అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిటుకుల శివారెడ్డి మాట్లాడుతూ పురాతన దేవాలయం మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయం దాదాపు 500 సంవత్సరాల పూర్వం బెజగామలో వెలిసిన అమ్మవారు, కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతుంది, భారతదేశంలో మొదటి ఆలయం మహిషాసుర అమ్మవారి దేవాలయం కర్ణాటక రాష్ట్రం మైసూరులో, రెండవ దేవాలయం తెలంగాణ రాష్ట్రం లోని గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో కొలువైందని, గతంలో కాకతీయ మహారాజులు పాలించిన సమయంలో మహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయం నిర్మించారని,ఇటీవల ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇంకా ఆలయ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతయని ప్రజల విశ్వాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకటేశం శర్మ,అశోక్ శర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణ



**వేములవాడ, జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణానికి చెందిన వేగండ్ల సరోజన,కుమ్మరి లక్ష్మి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం రోజున వారి వారి ఇళ్లకు వెళ్లి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడి చికిత్స తీసుకుంటున్న నిరుపేదలకు సీఎంఆర్ చెక్కులను అందజేయడం చాలా సంతోషకరమని వారన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, బిసి సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్లు తోట రాజు, కొండ శేఖర్, నాయకులు లాల నగేష్, వస్తాది కృష్ణ గౌడ్,నాగుల మహేష్ గౌడ్, ఇన్నారం సాగర్, తదితరులు ఉన్నారు.

## వర్షంలో కూడా ఆగని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 34వ రోజు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్నాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయ సహకారంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వర్షం కారణంగా 40మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు అన్నారు, అనంతరం అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు ఎద్దండి రాజు, మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిదిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట రాము, తోట రాజేష్, తోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి డాక్టర్ బెజ్జంకి రవీందర్ చేసిన సేవలకు దక్కిన గౌరవ డాక్టరేట్

**వేములవాడ, జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సేవపురస్కార్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత, ఆర్.ఎం.పి డాక్టర్ అయిన బెజ్జంకి రవీందర్ తన డాక్టర్ వృత్తిని చేపడుతూ ఎంతో మందికి వైద్య సలహాలు ఇస్తూ తనవంతు వైద్య పరంగా ఆర్థికపరంగా సహకారం అందించడమే గాక ఎంత బిజీగా వున్న గత కోవిడ్ సమయం నుంచి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించే అన్నదాన సేవా కార్యక్రమాల్లో తమ విలువైన సమయాన్ని కేటాయిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్. బెజ్జంకి రవీందర్ కి శనివారం రోజున హెూసూర్, కరెస్టా హెూటల్స్, తమిళనాడు స్టేట్ నందు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమంలో భాగంగా బాబు విజయం ఫౌండర్ అండ్ హెల్త్ కోచ్ విజయన్ అకాడమీ అడ్వైజరీ బోర్డ్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ డాక్టర్ కె ఏ మనోకరన్ ఎక్స్ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ జ్ఞాన శేఖర్, ఎస్పీ కృష్ణగిరి, డాక్టర్ కుమార్ ఎక్స్ సెంట్రల్ గవర్నమెంట్ కౌన్సిల్ అడ్వకేట్ హైకోర్టు కర్ణాటక, మాలదేశ్ నీలప్ప గురు స్వామి చైర్మన్ మున్సిపల్ కార్పొరేషన్ హెూసూర్, స్వామి శ్రీ ఎస్ రవిచంద్రన్ శ్రీ గంగమ్మ దేవి శక్తిపీఠం, శ్రీ అగస్త్య గురూజీ ఆనందమయ మెడిటేషన్ అండ్ పీస్ ఫౌండేషన్ బెంగళూరు, డాక్టర్. చేరాల ప్రకాష్ ఆదర్శ కళానిలయం ఫౌండర్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ చేతుల మీదుగా సోషల్ సర్వీసులో గౌరవ డాక్టరేట్ అందించారు.ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ డాక్టర్. బెజ్జంకి రవీందర్ కి వారు చేసిన సేవలకు గౌరవ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని, ఇంకా ఇలాంటి అవార్డులు పొందాలన్నారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బెజ్జంకి రవీందర్ నీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అభినందించారు.

## సీపీఆర్ పై అందరికీ అవగాహన ఉండాలి..




**–ఈచ్ వన్ సేవ్ వన్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ, జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సీపీఆర్ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, వైద్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.సీపీఆర్ పై అవగాహనతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వయంగా సిపిఆర్ చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సి పి ఆర్ చేసినట్లయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయి, అందువలన సి.పి.ఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలన్నారు. దీనికై ప్రతి ఉద్యోగికి ఈ శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు.కార్డియాక్ అరెస్టు అయిన వారికి వెంటనే సి పి ఆర్ చేస్తూ,108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా ప్రతి మండల కేంద్రంలోని ప్రజలకు, సిబ్బంది, అధికారులకు శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత రావు, ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. సి పి ఆర్ కార్డియో పల్మనరీ రీసోసియేషన్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని,గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి....




**–బీజేపీ జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్.**

**ఇల్లందకుంట జులై 27 ( మన వార్త ప్రతినిధి )**
ఇల్లందకుంట మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ప్రసాద్ మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు పనిచేయాలని రాపర్తి ప్రసాద్ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. మరో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి శ్రేణులు సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూనే ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని కరుణాకర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి పైసల పంచాయితీలకు కౌశిక్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నాడని బింగి కర్ణాకర్ ఆరోపించారు. కొత్తగా ఏర్పడ్డ ఇల్లందకుంట మండలంలో ఇప్పటివరకు ప్రభుత్వ సొంత కార్యాలయాలు లేకపోవడం దురదృష్టకరామని అన్నారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి చర్చించడం జరిగింది.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం..



**-ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు.**

**ఇల్లందకుంట జులై 27 ( మన వార్త ప్రతినిధి )**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలి అని ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు. మాట్లాడుతూ ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఇల్లందకుంట కాంగ్రేస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, గ్రామశాఖ అధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శిగా, వివిధ హోదాలలో పనిచేయడం జరిగింది. 2009 లో ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్తగా అవకాశం ఇచ్చి మల్లి పేరు తొలగించారు. ఇల్లందకుంట మండలం కొత్తగా ఏర్పడిన తరువాత మండలములో పూర్తి భాధ్యతలు తీసుకొని అప్పుడు ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా పిసిసి మరియు డిసిసి స్థాయిలో ఏ కార్యక్రమం తలపెట్టిన తూచ తప్పకుండా నా వంతుగా కార్యక్రమాలు నిర్వహించాను. ఉప ఎన్నికల సమయములో ఇల్లందకుంట మండలములో చాలా మంది నాయకులు డబ్బుకు, పదవులకు ఆశపడి అమ్ముడుపోయిన. ఇల్లందకుంట మండలములోని 18 గ్రామాలలో కార్యకర్తలు లేనప్పటికి గ్రామ గ్రామాన తిరిగి కాంగ్రేస్ పార్టీ గురించి వివరించి కార్యకర్తలను తయారుచేసి వారికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీని ఇల్లందకుంట మండలములో బలోపేతం చేసినాను. నేను గత 22 సం?రాల నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్నాను, కాబట్టి ఈ సారీ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని కోరారు.

## బాధితునికి ఎల్ఓసి అందించిన గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, జులై 27 (మన వార్త):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి, ఆసుపత్రి ఖర్చులు భరించలేని బాధితుడికి రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి ఎల్ఓసి ని అందించారు. జహీరాబాద్ మండల పరిధి బూచినెల్లి గ్రామానికి చెందిన ఆర్ నాగన్న లివర్ సమస్య తో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఖర్చు వస్తుందని వైద్యులు తెలుపారు. బాధితుడికి ఆర్థిక స్థోమత లేక పోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి ని సంప్రదించాడు. వెంటనే స్పందించిన గిరిధర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహాకారంతో బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒక లక్ష రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి ని గిరిధర్ రెడ్డి బాధితుడికి కుటుంబ సభ్యులకు అందించారు.

## వెంటనే రెండు మెగా మినీ లెదర్ పార్క్ లు పునః ప్రారంభించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27 (మనవార్త ప్రతినిధి )**



తేది 27 జూలై 2024న శనివారం నాడు తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ మరియు మొలుగు రాజు కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ , చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ని కలిసి వినతి పత్రాలు సమర్పించారు జూలై 23 నుంచి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణకు ప్రకటించిన రెండు మెగా మినీ పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్ తో పాటు దళిత , మాదిగ, మాదిగ ఉ ప కులాల యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలనిఅదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఉమ్మడి జిల్లాలలో ఉన్న లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా దశల వారీగా రాష్ట్రమంతట లెదర్ పరిశ్రమలు స్థాపించి నూతన టెక్నాలజీకి అనుగుణంగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని కోరారు మూడు (3000) వేల కోట్ల ఈ బడ్జెట్ కేటాయించి, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ప్రకటించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఆర్థిక అభివృద్ధికి అంబేద్కర్ అభయ హస్తం కు 12,0000/- (పన్నెండు లక్షల ) రూపాయల స్కీం వెంటనే ప్రారంభించి మాదిగ మాదిగ ఉపకులాలను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం



**జహీరాబాద్, జులై 27 ( మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రంలో బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో బిజెపి జహీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందనీ జగన్ కార్యకర్తలతో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సి బస్వరాజ్, గోపాల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, ప్రశాంత్, కార్యదర్శులు అశోక్, విశ్వనాధ్, నర్సిములు ఎల్గోయి, పరశురాం, అనిల్, శివారెడ్డి, హరీష్, రోహిత్, భాగ్యరం, తుక్కారం, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి

**-హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్**




**హసన్ పర్తి (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ )జులై 27**: నిరంతరం కురుస్తున్న వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు. శనివారం హసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల గ్రామంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ సురేష్,ఎస్సై దేవేందర్, వారి సిబ్బంది కలిసి ప్రజలు వర్షాలతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ గత 15 రోజులుగా కురుస్తున్న నిరంతర వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, చెరువులు, కాలువల వద్ద జాగ్రత్తలు వహించాలని ప్రజలకు తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల దగ్గర విద్యుత్ వాడే విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మట్టి గోడలు, పురాతన ఇండ్లలో నివసించేవారు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.వర్షం సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మొదలైన విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన వనమహోత్సవం వేడుకలు.



**ఇల్లందకుంట జులై 27 ( మన వార్త ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం ఇన్చార్జ్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలో టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శనివారం రోజున వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సుమారు 200 మొక్కలను నాటారు ఇందులో భాగంగా విద్యార్థులచే ఎకో క్లబ్ క్లబ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఎకో క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్ గా పదవ తరగతి విద్యార్థి డి ప్రవీణ్ను ఎన్నుకోవడం జరిగింది. ఎకో క్లబ్ మెంబర్లుగా వ్యవస్థ అవినాష్ , లక్ష్మీ , ప్రసన్న , సుదీప్ , మణిదీప్ , అంకిత , సాయిరాం , రేవతి , శ్రీ నిత , రాజు , బాబా సూర్యతేజ , ఉషశ్రీ లను ఎన్నుకోవడం జరిగింది. వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు, గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ కే శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రథమ బహుమతి బి వంశీకి ద్వితీయ బహుమతి వేదశ్రీలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శవాల మీద పేలాలు ఏరుకొని తినే వైద్యులు



**జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ డిమాండ్.**

**హుస్నాబాద్ జులై 27 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

ప్రజా ఆరోగ్యం కొసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేద ప్రజల పట్ల శ్రద్ధ వహించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సంబంధిత అధికారులు పని చేస్తుంటే ప్రభుత్వ నిబంధనలు పక్కనబెట్టి అందుకు భిన్నంగా ప్రజా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజా వైద్యం పక్కదారి పట్టి కాంగ్రెస్ ప్రజా పాలనలో పాలకుల ఆలోచనలకు విరుద్ధంగా నడుస్తుందని భారత కమ్యునిస్టుపార్టీ(సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం రెకొండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గొర్రెల కాపరి మెగిలి బొందయ్య శుక్రవారం నాడు గొర్రెల మేకల మెతకొసం పొలం గట్లల్లో తిరుగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గొర్రె పిల్ల వ్యవసాయ బావిలో పడిందని తెలిసి గొర్రె పిల్లను కాపాడబొయిన బొందయ్య ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించడంతోశనివారం నాడు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని 50 పడకల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం వస్తే ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది 6000 ఇస్తేనే పోస్టుమార్టం చేస్తామడం గమనార్హం. సర్కారు దావఖనకు వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని గతంలొ స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డితో పాటు వైద్యుల పనితీరు మారాలని సేవాభావం అలవర్చుకొని అంకిత భావంతో పనిచేయాలని మందలించిన సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డి,వైద్యుల పని తీరు ఏమాత్రం మారడం లేదని గడిపె మల్లేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మంజులారెడ్డి....



**-పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం.**

**హుస్నాబాద్ జులై 27(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

హుస్నాబాద్ నియోజకవర్గ సామాజిక సేవకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి శనివారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిశారు అనంతరం ఆమె ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను చేస్తున్న సామాజిక సేవకు మరియు పార్టీకి చేస్తున్నటువంటి సేవకు ప్రతిఫలంగా నాకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా ఒక కాంగ్రెస్ కార్యకర్తగా ఎప్పటికీ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని ఆమె అన్నారు. రాష్ట్ర మంత్రి హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి శరవేగంతో జరుగుతుందని ఆమె అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రేసులో పొనగంటి రవీందర్..



**- తర్టీ ఇయర్స్ కాంగ్రెస్ పార్టీ తోనే ప్రయాణం.**

**జమ్మికుంట, జూలై 27( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ పార్టీ తనకు ఊపిరిగా, పార్టీ కోసం, పార్టీ ప్రతిష్ఠ కోసం ముప్పై ఏళ్లుగా కార్యకర్తగా సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్త పొనగంటి రవీందర్. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడంకు చెందిన పొనగటి రవీందర్ తన చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీకి జై కొడుతూ, నూనూగు మీసాల ఇడులో తన 18వ యేట 1995 లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నాడు. అప్పటినుంచి ఇప్పటి వరకు ఒకే పార్టీలో నమ్మకంతో పనిచేస్తున్నాడు. 2001లో మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గా, 2009 లో మండల వైస్ ప్రెసిడెంట్ హోదాలో యువతకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2005లో ఇందిరమ్మ కమిటీ మెంబర్ హోదాలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి పలువురి మన్ననలు పొందారు. 2006-2012లో కేశవాపూర్ లో జరిగే సమక్క సారక్క జాతర మెంబర్ గా భక్తులకు సేవలందించారు.. 2006 లో ఆబాది జమ్మికుంట వార్డు మెంబర్ గా పోటీచేశారు. పార్టీ ఆదేశాల మేరకు తుచతప్పకుండా పార్టీలో పని చేశారు. పదవులతో నిమిత్తం లేకుండా పేదల నేస్తం హస్తం అనే నమ్మకంతో పొనగంటి రవీందర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా 30 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ప్రజల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఏ కార్యక్రమాలు తలపెట్టినా మనసా వాచా చురుకుగా పాల్గొంటున్నారు. పార్టి ఫిరాయింపుల కోసం పలు పార్టీలు ప్రలోభాలకు గురిచేసినా తలొగ్గకుండా అంతఃకరణ శుద్ధి తో కాంగ్రెస్ పార్టీతో ప్రయాణం చేస్తున్నాడు.

## బండి సంజయ్ నీ మంత్రి పదవికి రాజీనామా చెయ్...!



**హుస్నాబాద్ జులై 27 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్ నీ మంత్రికి పదవికి రాజీనామా వెంటనే చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు శనివారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూబిజెపి నాయకులు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ రవాణా శాఖ మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎలాంటి నిధులు తీసుకురాలేదు అని రాజీనామా చేయాలని వారు మాట్లాడడం జరిగిందనిబిజెపి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నాం కేంద్ర బడ్జెట్ ఏర్పాటు చేసిన దాంట్లో తెలంగాణకు గుండు సున్నా కూడా ఈయ్యని కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విధానం ఎలా ఉంది అని అంటే ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం తప్ప ప్రజల కోసం ఏర్పాటుచేసిన బడ్జెట్ కాదు అని కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము మాట్లాడుతున్నాం బిజెపి నాయకులు దీనికి సమాధానం చెప్పాలి.

## సింగరేణి పరిరక్షణ కోసం బస్సు యాత్ర



**మంచిర్యాల్ జూలై 27 (మన వార్త ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బావల వేలం పాటలు వెంటనే రద్దు చేసుకోవాలని సింగరేణి పరిరక్షణతో పాటు ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఈనెల 29 నుండి తమ యూనియన్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపడుతున్నామని సిఐటియు మందమరి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వెంకట స్వామి తెలిపారు. శనివారం మందమరి ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన గేట్ మీటింగ్లో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వేలం పాటలను ఉపసంహరించుకోవాలని అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాలని చెప్పారు. సింగరేణి సమస్త అభివృద్ధి కార్మికుల ఉద్యోగ భద్రత ఏకైక లక్ష్యంగా తమ యూనియన్ ఎలాంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. 29 నుండి గోలేటి నుండి బస్సు యాత్ర ప్రారంభం కానుందని సింగరేణిలోని 11 ఏరియాలలో ఆగస్టు 4వ తేదీ వరకు నిర్వహిస్తామని ముగింపు సభ పెద్ద ఎత్తున ఉంటుందని చెప్పారు.

## దోమల నివారణతో సీజనల్ వ్యాధులుదూరం ముందుజాగ్రత్తలే శ్రేయస్కరం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27 (మనవార్త ప్రతినిధి)** మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో గుంతల్లోకి వర్షపు నీరు చేరింది మురుగుకాల్వలు వరద నీటితో పొంగిపొర్లాయి దీంతో పరిసర ప్రాంతాలు కలుషిత నీరు గుంతల్లో నీటి నిల్వ ఉండడంతో అంటు వ్యాధులు వైరల్ ఫీవర్లు వచ్చే ప్రమాదముందని వైద్యులు సూచిస్తున్నారు వ్యాధులపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉంటే వ్యాధులు దరిచేరవని వైద్యనిపుణులు చెబుతున్నారు సీజనల్ వ్యాధులంటే జనం అల్లాడిపోతారు వర్షాకాలం వచ్చిందంటే దోమకాటుతో డెంగీ టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధులతో రోగులు దవాఖానకు క్యూ కడతారు డెంగీ జ్వరానికి ప్రత్యేకమైన చికిత్స లేదు ఈ జ్వరం వచ్చిన వారిలో తెల్ల ఎర్ర రక్తకణాల సంఖ్య గణనీయంగా తగ్గడంతో పాటు రక్తంలోని కీలకమైన ప్లేట్‌లెట్స్ తగ్గిపోతాయి వ్యాధి లక్షణాలు నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల అవగాహన పెంచుకుంటే డెంగీ జ్వరం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్ వ్యాధి వ్యాప్తి విధానం ఆర్బోవైరస్ అనే అత్యంత సూక్ష్మమైన వైరస్‌తో డెంగీ వ్యాప్తి చెందుతుంది ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరి దోమకాటుతో వ్యాపిస్తుంది డెంగీ సంక్రమణ దోమలు పగటి పూట కాటు వేస్తాయి ఈ రకం దోమలు నిల్వ ఉన్న నీటిలో బాగా అభివృద్ధి చెందుతాయి తీసుకోవలసిన జాగ్రత్తలు దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని వెంటవెంటనే తొలిగించాలిఎయిర్‌కూలర్లు ఫ్రీజ్ వెనుకభాగం నీటి తొట్లు పూల కుండీలు ఫౌంటెన్లు ఖాళీ డ్రమ్ములు బిల్డింగ్‌పై ఇంటి పరిసరాల్లో నిలిచిన నీరు ఫ్లవర్‌వాజ్‌లు పగిలిన సీసాల్లో నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

## ఏటిసిలుగా మారనున్నఐటీఐలు




**జిల్లా జులై 27( మన వార్త ప్రతినిధి)**కొత్తగూడెంఉన్న ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రస్తుతమున్న శిక్షణ కార్యక్రమాలు సైతం కొత్తరూపు సంతరించుకోనున్నాయి. రెండుమూడు దశాబ్దాల నుండి కేవలం శిక్షణ కార్యక్రమాలనే ఐటీఐల్లో కొనసాగిస్తుండగా ఇకపై ఏటీసీల్లో సరికొత్త కోర్సులు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ తెలిపారు. బడ్జెట్ ఒక్కో ఏటిసి కోసం 4.77 కోట్లను కేటాయించిన నేపథ్యంలో రుద్రంపూర్ ఐటిఐలో సంబరాలు నిర్వహించారు. బోధన సిబ్బందికి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏటిసి లలో కొత్తగా ఆరు రకాల ట్రేడ్లను ఎంపిక చేసి వాటిని ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోనుందని, జిల్లా కేంద్రంలో ఉన్న రుద్రంపూర్‌లోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐటిఐ) ఇన్నాళ్లు నిధుల లేమితో సతమతం అయిందని, గత కొన్నేళ్లుగా ప్రాక్టికల్స్ చేసేందుకు అవసరమయ్యే రా మెటీరియల్‌కు నిధులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఇక్కడ ప్రతి యేటా 564మంది విద్యనభ్యసిస్తుండగా వారందరికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీపి కబురు చెప్పారని అజ్మీర సురేష్ నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాలిక్ దీపక్, కాటి సందీప్, లావుడియా శశివర్ధన్, షేక్ మోహిన్, షేక్ సమీర్, తదితరులు పాల్గొన్నారు...

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో హరితహారం కార్యక్రమం



**గంభీరావుపేటజులై 27మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.పి.ఓ.పాక ధర్మపురి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.విజయలక్ష్మి అధ్యక్షతన హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ మొక్కలు మానవుని జీవనశైలి అభివృద్ధికి దోహదపడతాయని , మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేశారు. చెట్ల వల్ల వర్షాలు కురిసి, పాడిపంటలు అభివృద్ధి చెందుటలో ఎంతగానో తోడ్పడతాయని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పిట్ల దాసుగారు, ఐక్యూ ఏసీ, కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు, టీఎస్ కేసి కన్వీనర్ డాక్టర్. జె. శ్రవణ్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం గారు, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె. వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,లక్ష్మీ, లావణ్య, సత్యానందం, జాంగిర్, కవిత, రవి, జ్యోతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా గోడు మీకు పట్టదా...



**-లారీలను అడ్డుకొని బైఠాయించిన మహిళలు...**

**జమ్మికుంట, జూలై 27( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డ్ మారుతినగర్ లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీనికి తోడు నిత్యం అధికారుల్లోడుతో లారీలు నడవడంతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు తయారై నడవడమే ఇబ్బందిగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలతో రోడ్లు ధ్వంసమై గుంటలుగా ఏర్పడి అడ్డం పడుతున్నామని కాలనివాసులు రోడ్డుపై ఉన్న గుంతల లోని నీటిలో నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు. అటువైపుగా వస్తున్న లారీలను అడ్డుకొని బైఠాయించారు. రైస్ నిలువ గోదాం పై చర్యలు తీసుకోవాలని గోదాం వలన లక్క పురుగులు వస్తున్నాయని, వీటివలన ఆనారోగ్య పాలవుతున్నమని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని ఎవరి స్వార్ధానికి వారు వచ్చి పోతున్నారని స్థానిక కౌన్సిలర్ కూడా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. మారుతి నగర్ కి రోడ్లు లేవని మాకు వెంటనే రోడ్లు సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ



**జహీరాబాద్, జులై 27( మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. శుక్రవారం అర్ధరాత్రి సత్వార్ ప్రాంతంలో కోహినూర్ ధాబాలో ఆగిన ట్రావెల్స్ బస్సులో గుర్తు తెలియని దుండగులు 4 కిలోల బంగారం చోరీ చేశారు. హైదరాబాద్ నుంచి ముంబయి వెళ్తున్న బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి వద్ద రూ. 2.80 కోట్ల విలువ గల ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భ్రమలోనే బీ ఆర్ ఎస్ నాయకులు..



**-తుమ్మేటి సమ్మీ రెడ్డి.**

**జమ్మికుంట, జూలై 27 ( మన వార్త ప్రతినిధి):** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పర్యటనపై సమ్మిరెడ్డి ధ్వజమెత్తారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అబద్ధాలు, అసత్యాలు, అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టిన బిఆర్ఎస్ నేతలు ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నట్టు భ్రమిస్తున్నారని, అవే అబద్దాలతో ప్రజల దృష్టిని మళ్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లేందుకు కంకణం కట్టుకున్నారని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బిఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల పరిశీలన కోసం చేపట్టిన పర్యటనపై తీవ్రంగా మండిపడ్డారు. లోయర్ మానేరు సందర్శనలో భాగంగా డ్యామ్ లో నీటి నిలువలేదని, మేడిగడ్డకు వెళ్లి నీరు వృధా పోతుందని అసత్యపు ఆరోపణలతో నోటికొచ్చినట్టు మాట్లాడడం వారి అజ్ఞానానికి, అహంకారపూరిత ధోరణికి నిదర్శనం అని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 45 శాతం మేర వర్షపాతం నమోదయిందని, మరి ఈ పాటి వర్షాలకి నీరు ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ నీటితో నిండి నీరు బయటకు పోవడానికి కారణం ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో దిగువ ప్రాంతానికి నీరు ఉధృతంగా ప్రవహిస్తుందన్న విషయం గ్రహించాలన్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే మేడిగడ్డ డ్యామ్ కుంగిపోయిందని, నీటి నిల్వకు ఇది ఎంత మాత్రం యోగ్యంగా లేదని డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. మీ నిర్వాకం వల్ల ఏటా వేలకోట్ల వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి పర్యటనలు చేసి అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజల్లో మీరు చులకనవ్వడం ఖాయమన్నారు. మీ హయాంలో జరిగిన విధ్వంసం, అవినీతి అక్రమాల వల్లే ప్రాజెక్టుల పరిస్థితి ఈ విధంగా తయారైందని అన్నారు. ఆత్మ పరిశీలన చేసుకోవడం మాని అభూత కల్పనలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే అభాసు పాలు కావడం తధ్యమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి, ఎందుకు పనికి రాకుండా నిర్మించి దాని నిర్వహణకు వేలకోట్ల భారాన్ని మోపిన మీరే మొసలి కన్నీరు కారిస్తే దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. మీ తప్పిదాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కదిద్దే ప్రయత్నం చేస్తూనే ప్రజా పాలన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతు ప్రయోజనాల కోసం సుమారు 32 వేల కోట్ల వెక్కించి రైతు రుణమాఫీ శ్రీకారం చుట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయలే తప్ప మీ హయాంలో జరిగిన తప్పిదాలను, దుర్మార్గపు విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం పై రుద్దాలని చూస్తే ప్రజలు క్షమించబోరన్నారు. అహంకారపూరిత పాలనపై విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ నేతల్లో పరివర్తన రాకపోవడం విచారకరమన్నారు. కనీసం మీ గురించి జనం ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. మీ విధానాలు మీ అణచివేత ధోరణులను ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు కూడా గడవకముందే ప్రభుత్వం వైఫల్యం చెందినట్టు చిత్రీకరించే ప్రయత్నం చేయడం, ఏడుపులు, పెడబొబ్బలు, గగ్గోలు పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ తానే పెద్ద మేధావినని తనకే అన్ని తెలుసు అనే అహంభావం ఇంకా వీడకపోవడం వారి అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీరు ప్రాజెక్టుల యాత్ర చేసిన, మోకాలి మీద నడిచిన, తలకిందులుగా తపస్సు చేసిన తెలంగాణలో మీకు భవిష్యత్తు లేదనేది గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ను చులకన చేయాలని కుయుక్తులు, కుట్రలు, కుతంత్రాలు పన్నడం ఆపి ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడంపై దృష్టి పెట్టాలని చెప్పారు.

## లోటస్ పాండ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు..



**జమ్మికుంట,జూలై27 ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల వేడుకలు జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండ పై ప్రమిదలతో బోనాలు తయారు చేసి సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిలు అమ్మవారికి బోనం సమర్పించారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గా మాత చిత్రపటానికి పూల మాల వేసి పూజలు చేశారు.. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా, విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు.. మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ తాబ్సుమ్, ఉపాధ్యాయులు పద్మ, శ్రవేని, సుమలత, స్వరూప, భవాని, కవిత, లావణ్య, రజిత, ఉదయ శ్రీ, హాసీన, సురేష్, రాజశేఖర్, దేవరాజ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట జూలై 27మన వార్త ప్రతినిధి** హమీద్ ఆధ్వర్యంలో శనివారం రోజున గోరంటాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులైనటువంటి కుటుంబాలకు ఒక్కొక్కరికి 60 వేల రూపాయల చొప్పున రెండు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, గోరింటాలగ్రామ శాఖ అధ్యక్షులు అంజా గడ్, అజ్మీరా భాస్కర్ నాయక్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..




**-కమిషనర్ అయాజ్...**

**జమ్మికుంట, జూలై 27( మన వార్త ప్రతినిధి):** వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ మున్సిపల్ కమిషనర్ ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం తో జమ్మికుంట పట్టణ ప్రజలు ,పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు,కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ప్రజలు సూచించారు. ఈ వర్షాలు ఇంకా మూడు రోజులు వుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని, మత్స్యకారులు చెరువులో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా కరెంటు స్తంభాల వద్ద కూడా వాహనాలు నిలుపరాదని, స్తంభాలను తాకరాదని తెలిపారు. పాత గృహాలు, గుణ పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదాలు వున్నాయని, వర్షాలు కురిసే సమయంలో అలాంటి గృహాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం



**గజ్వేల్ జూలై 27 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ మండల కార్యవర్గ సమావేశం గజ్వేల్ యశ్వి బ్యాంకెట్ హాల్ లో మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర నాయకులు రాంరెడ్డి,మండల ఇన్చార్జి నందన్ గౌడ్ , రాష్ట్ర నాయకులు జశ్వంత్ రెడ్డి పాల్గొన్నడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గజ్వేల్ నియోజకవర్గం లో రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం ఏ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గజ్వేల్ మండలం జడ్పిటిసి అదేవిధంగా మండలంలోని అత్యధిక ఎంపీటీసీలను కైవసం చేసుకోవాలని గజ్వేల్ గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగింది సమావేశం లో కార్యకర్తలు గజ్వేల్ మండలం లో వున్న గ్రామలలోని పలు సమస్యలను కార్యవర్గ సమావేశం లో ప్రస్థావించి సమస్యల పరిష్కారానికి మండల పార్టీ సహకరిస్తుంది అని మండల పార్టీ తీర్మణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ ఎల్కంటి సురేష్ సీనియర్ నాయకులు వంజరి రాజు, కిరణ్ కుమార్ రెడ్డి, రామచంద్ర రావు,దళిత మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి మణి శేఖర్, మహిళా మోర్చ ప్రధానకార్యదర్శి భాగ్యాలక్ష్మి ,జిల్లా ఉపాధ్యక్షురాలు మేక ఉమా, అసెంబ్లీ మీడియా కన్వీనర్ ఆనంద్ సాయి,మండల ప్రధానకార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్ , పంజాల కూమార్ గౌడ్,భీం కూమర్ , చాకలి రాజు,శాతం స్వామి,బిజెవైయం నాయకులు మహెష్ చారీ ,బిజెవైయం అధ్యక్షులు సాయికిరణ్, మహిళా మోర్చ నాయకురాలు మామత,సరిత మండల నాయకులు వడ్ల బిక్షపతి, భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్,కాశమైన స్వామి,శ్రీరాం నగేష్, నవీన్,శ్యాం, ప్రసాద్ ముఖర్జీ కనకరాజు,బాసు రాజు , శాన్వీష్ రెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్,భారత్, తదితరులు పాల్గొన్నడం జరిగింది